RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
సోమవారం 21 ఏప్రిల్ 2025 quicktodaynews.com


## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి ప్రత్యేక పూజలు



**శివ్వంపేట ఏప్రిల్ 20 (క్విక్ టు డే న్యూస్)**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని సికింద్లాపూర్ గ్రామ శివారులో కొలువైన లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి మెదక్ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని లక్ష్మి నరసింహస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై ఉన్న దేవా లయానికి భక్తులు కాళినడకన చేరుకొని స్వామివారిని ఒడిబియ్యం, పట్టు వస్త్రాలు, తలనీలాలు సమర్పించారు. కింద దేవాలయంలో స్వామివారిని అభిషేకం, అర్చనలతో పాటు లక్ష్మీనరసింహ్మస్వామి వారి కల్యాణం, వ్రత మండపంలో సమూహిక సత్యనారాయణస్వామి పత్రాలు నిర్వహించి,ఆలయం పక్కన ఉన్న గుండంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.క్యూలైన్ల వద్ద భక్తులను ఎట్లాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తునం అని ఆలయాల ప్రధాన అర్చకుడు. దనుంజయ శర్మ ఈవో శశిధర్ తెలిపారు.

## వైసిపి సినియర్ నాయకులు పెద్ద బాబు కుటుంబాన్ని పరామర్శించిన గండి రవికుమార్





**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో(క్విక్ టుడే న్యూస్):**

అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం లంకెలపాలెం గ్రేటర్ విశాఖ 79 వార్డు సినియర్ నాయకులు మాజీ సర్పంచ్ యలమర్తి వెంకట నరసింహం (పెదబాబు) అకాల మరణం విధితమే పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి రవికుమార్ లంకెలపాలెం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు ను పరామర్శించి ఓదార్చారు పెదబాబు ఆయనకు ఉన్న జ్ఞానపకలను వారూ కుమారులు వెంకట్రావ్ నరిసింగరావు లతో నెమరవేసి కొన్నారు ఆయనతో పాటు లంకెలపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి సుందరపు అప్పారావు, గంజి సురేష్, ఖాతా లోకేశ్వరరావు ఐడి భాబు అమృతపురం సర్పంచ్ సింగంపల్లి రామారావు సిరపరపు వాసు కరక రాము గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం



**నాచారం, ఏప్రిల్ 20 (క్విక్ టుడే న్యూస్):**

బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి 200వ వారం పూలమాల అలంకార కార్యక్రమం నాచారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పుల నర్సింగ్ రావు, ఏర్పుల చిన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడల మల్లికార్జున గౌడ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శ్రీహరి, శ్రీరాములు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, బండారి రఘు, రాజు, రమేష్, రాకేష్, హరీష్, బి రాకేష్, రెబల్ రాజు, జగదీష్, సురేష్, పరశురాం, స్వామి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ పండుగ

## షాలోమ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు పెద్ద ఎత్తున తరలివచ్చిన క్రైస్తవులు

**హుజూర్ నగర్, ఏప్రిల్ 20, (క్విక్ టుడే న్యూస్) :**

ఈస్టర్ వేడుకను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఏసుక్రీస్తు శిలువపై మరణించి తిరిగి మూడో రోజు పునరుత్థానం చెందడాన్ని పురస్కరించుని క్రైస్తవులు ఈస్టర్ వేడుకను జరుపుకుంటారు. పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోని షాలోమ్ చర్చిలో ఆదివారం ఈస్టర్ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రత్యేక గీతాలు ఆలపించి ఏసు క్రీస్తును ఆరాధించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్, సీఎస్ఐ సాగర్ గ్రూప్ చైర్మన్ రెవ. జిజె కాంతారావు భక్తులకు బైబిల్ సందేశాన్ని బోధించారు. ప్రజల పాపాలను కడిగివేసేందుకు తన రక్తాన్ని చిందించి శిలువపై ప్రాణాలొదిలి, మూడో దినమున సజీవుడై లేచి తిరిగి తన తండ్రియైన యెహోవా వద్దకు చేరుకున్నాడని తెలిపారు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరించాలని శాంతి, సమానత్వం, సమాధానంతో జీవించాలని సూచించారు. ఈస్టర్ సందర్భంగా చర్చిని విద్యుత్ కాంతులు, పూలతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. ఎంతో శ్రమకోర్చి చర్చిని అలంకరించిన దారా అనిల్ కుమార్, అందుకు సహకరించిన చర్చి యూత్ ను పాస్టర్ తో పాటు సంఘ సభ్యులు అభినందించారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చర్చి సెక్రెటరీ పీ. డానియల్, ట్రెజరర్ ఎన్. స్వాతి అన్ని ఏర్పాట్లు చేశారు



# సహారా జ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ





**మేడ్చల్ ఎప్రిల్ 20(క్విక్ టుడే న్యూస్):**

సహారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.భగభగ మండే భానుడి ప్రతాపానికి జనం విలవిల లాడిపోతున్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఈసిఐల్ చౌరస్తాలో పాదాచారులకు, వాహనదారులకు పెద్ద ఎత్తున మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.సేవ సాయం సంతోషం మా ఆతిథ్యం అనే నినాదంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు సహారా జ్యోతి ఫౌండేషన్ ఫౌండర్ జ్యోతి పేర్కొన్నారు. మా ఫౌండేషన్ ద్వారా వృద్ధులకు 24/7 అన్ని సౌకర్యాలతో సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవకులు అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.


# గూడూరు గ్రామపంచాయతీకి ట్రాక్టర్ ట్రాలీ అందజేత



## జిన్నారం శివ కుమార్ గౌడ్ రమాదేవి దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**శివ్వంపేట ఏప్రిల్ 20 (క్విక్ టు డే న్యూస్)**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామపంచాయతీకి చెత్త తీయడానికి ట్రాక్టర్ ట్రాలీ లేనందున గూడూరు తాజా మాజీ సర్పంచ్ స్వరాజలక్ష్మి శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి మేరకు జిన్నారం జి.శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల రెండు లక్షల రూపాయల గూడూరు గ్రామ పంచాయతీకి చెత్త తీయడానికి టాక్టర్ ట్రాలీ సొంత డబ్బులతో తయారు చేయించి గూడూరుగ్రామానికి ట్రాక్టర్ ట్రాలీ ప్రముఖ హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని జి శివకుమార్ గౌడ్. రమాదేవి దంపతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్. నరసయ్య. ముత్యాలు. కుమ్మరి శీను. కుమ్మరి శ్రీకాంత్. తీగల శ్రీను. గ్రామస్తులు



పాల్గొన్నారు జి. శివకుమార్ గౌడ్. రమాదేవి దంపతులకు గూడూరు గ్రామస్తులు కృతజ్ఞతలుతెలపడం జరిగింది